615) శంకరాభరణం

ప॥ వేదము దీర్చదు వేరే శాస్త్రములు। యేదియు దీర్చదు యిది నీమాయ॥

**************************************************************************



**************************************************************************

చ॥ నీవల్ల బ్రదికిరి నిండుదేవతలు। నీవల్ల నసురలు నెఱిజెడిరి।
ఆవల నిందరి కాత్మవు నీవే। చేవదేరె నీచిక్కులే భువిని॥

చ॥ నెమ్మి బాండవులు నీవారంటివి। కమ్మర విడిచితి కౌరవుల।
యిమ్ముల నీవావి యిద్దరికొకటే। తెమ్మలాయ నీతీరనిచిక్కు॥

చ॥ జగమున నీదే స్వతంత్రమెల్లా। నెగడినజీవులు నీవారు।
తగు శ్రీవేంకటదయివమ యిన్నియు। తెగి నీదాసులు తెలిసినచిక్కు॥